# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 22 మార్చి 2026


# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, మార్చి 21 (నినాదం)**

రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని కురిమిద్ద రోడ్ లో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్ధనలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రార్ధనలకు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు క్రమశిక్షణతో ప్రార్ధన నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేక నిలిచే రంజాన్ వేడుకలు అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్, మాజీ సర్పంచులు బృంగి ఆనంద్ కుమార్, పసుల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామ కాంత్ రెడ్డి, మసూద్, నాయకులు రాం పర్వతాలు, సంజీవ్ యాదవ్, బొమ్మంజనేయులు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి పుస్తకాలు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.












### విద్యారంగానికి తక్కువ నిధులు, బడ్జెట్‌పై

# విద్యార్థి సంఘాల విమర్శలు

**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులపై విమర్శలువెల్లువెత్తుతున్నాయి. అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐ ఎఫ్డిఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు బడ్జెట్‌ను తీవ్రంగా తప్పుబట్టారు.రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ. 3,24,234 కోట్లలో విద్యారంగానికి కేవలం రూ. 26,674 కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన తెలిపారు. ఇది మొత్తం బడ్జెట్‌లో 8.22 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 7.6 శాతంగా ఉండగా, ఈసారి పెరుగుదల కేవలం 0.6 శాతం మాత్రమేనని చెప్పారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18 శాతం నిధులు కేటాయించాలనిసూచించిందని తెలిపారు.ఆ హామీలు అమలులో కనిపించడం లేదని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో ఎక్కువ భాగం జీతాలకే వెళ్తోందని, మౌలిక వసతుల అభివృద్ధికి సరిపడా నిధులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, విద్యా కమిషన్ సూచించిన పబ్లిక్ స్కూల్ వ్యవస్థ అమలు సాధ్యమా అన్న సందేహం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో మాత్రమే విద్యాభివృద్ధి కనిపిస్తోందని, ఆచరణలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదని ఆరోపించారు.ఈ బడ్జెట్‌ను ఏఐఎఫ్డిఎస్,వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాకేష్, వంశి, అజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో యువజన జోష్

### విప్లవ వీరుల స్ఫూర్తితో భారీ కార్యక్రమాలు... ఎస్ ఎఫ్ ఐ, డీవైఎఫ్ ఐ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

**కొత్తగూడెం, మార్చి21(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో విద్యార్థి--యువజన ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. డీవైఎఫఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు, కార్యదర్శి కాలంగి హరికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అపార త్యాగాలు చేసిన మహా విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ విద్యార్థి-యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడమే ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉత్సవాల భాగంగా పట్టణం మరియు జిల్లా వ్యాప్తంగా పలు క్రీడా, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో క్రీడా పోటీలు, బైక్ ర్యాలీ, వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, చర్చా కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణలు. వీటితో యువతలో చైతన్యం, సృజనాత్మకత, సమాజంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఎసఎఫఐ, డీవైఎఫఐ సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ ఉత్సవాలు విస్తృత స్థాయిలో జరగనున్నాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన వీరుల స్ఫూర్తిని యువతకు చేరవేయడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమాలు యువతకు దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. యువత దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, సమాజంలో పెరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ధైర్యం, సామాజిక చైతన్యం పెంపొందించడమే ఈ ఉత్సవాల ఉద్దేశమని స్పష్టం చేశారు. నిర్వాహకులు ప్రజలు, యువకులు, విద్యార్థులు ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున ఆదరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



### నారక్కపేట ముస్లింలకు

# రంజాన్ శుభాకాంక్షలు

### సామరస్యానికి ప్రతీకగా పవిత్ర పండుగ: రఘుపతి పిలుపు



**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులకు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో స్నేహభావం, ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించిన ఆయన—ఇది ఉపవాస దీక్ష, ప్రార్థన, ఆత్మపరిశీలనతో కూడిన పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు నియమ నిష్టలతో జీవించడం ద్వారా మనిషిలో క్రమశిక్షణ, సహనం, కరుణ, దాతృత్వం వంటి గుణాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ పండుగ మనుషుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. సమాజంలో శాంతి, సుహృద్భావం, సామరస్య వాతావరణం నెలకొల్పడంలో రంజాన్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దాతృత్వం, పేదలకు సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం వంటి విలువలను ఈ పండుగ మరింత బలపరుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సమాజంలో ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, అల్లాహ్ దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నారక్కపేట యూత్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



### రోడ్డు ప్రమాదంలో

# ఇద్దరికీ గాయాలు

**భీమదేవరపల్లి, మార్చి 21 (నినాదం);**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామం నుండి హుస్నాబాద్ వైపు వెళ్లే రహదారిలోని బ్రిడ్జి వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైకు మరియు కారు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన సంతోష్‌కు ఎడమ కాలు విరిగినట్లు గుర్తించారు. మరో వ్యక్తి రఘుకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ముల్కనూరు 108 సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ సంపత్ సహాయంతో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. తదుపరి వారిని మెరుగైన చికిత్స కోసం హనుమకొండ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# నూతన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం




**పెబ్బేరు, మార్చి 21(నినాదం):**

పెబ్బేరు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అక్కి శ్రీనివాస్ గౌడ్‌ను ఎఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమయ్య, ఎల్లారెడ్డి, సహదేవుడు ముదిరాజు, రాచల మహేశ్వర్ రెడ్డి, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, దేవన్న యాదవ్, తిప్పాయపల్లి ఎల్లస్వామి నాయుడు, పాతపల్లి చంద్రశేఖర్, గోంది నాగార్జున, పి. అనిల్, చరణ్, జగదీశ్వర్ రెడ్డి, సోప్పరి రమేష్, గందం ఆంజి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### నేలకొండపల్లి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య!



**పాలేరు మార్చి 21( నినాదం)**

నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో పలు ముస్లిం సోదరుల గృహాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నేలకొండపల్లి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ పండుగను జరుపుకుంటున్న నా ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్ ముబారక్.అల్లా దయతో అందరి జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యాలు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఏడవ వార్డు మెంబర్ లింగం యలమంద, తిరుమలాపురం సర్పంచ్ కామదాన ప్రవీణ్, ఎలిగెటి వెంకటేష్, జనగాం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



### ఎన్నారై రాఘవేందర్ గౌడ్

**కల్వకుర్తి, మార్చి 21 (నినాదం)**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తొంట పరుశరాములు తండ్రి బచ్చన్న అనారోగ్యాన్ని గుర్తై తీవ్ర ఇబ్బందులు పడుతూ సొంత ఇల్లు లేక వారి పరిస్థితి అయోమయంగా మారడంతో పరుశరాములు క్లాస్మేట్ లు వారికి ఒక రూమ్ ఇల్లు కట్టించాలని ఆలోచించారు. ఈ సందర్భంలోనే గ్రామానికి చెందిన ఎన్నారై వేముల రాఘవేందర్ గౌడ్ మిత్రుల ద్వారా విషయం తెలుసుకొని శనివారం క్లాస్మేట్ పరుశరాములు ఇంటి నిర్మాణం కోసం 50వేల రూపాయాలను సింగం విజయ్ గౌడ్ ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, డైరెక్టర్ శివ కళ్యాణ్, గొడుగు బాల్ చందర్,తాళ్ల సురేష్ గౌడ్, వార్డ్ నెంబర్లు బి మాణిక్యరావు, ఎండి యూసుఫ్, గొడుగు తిరుపతయ్య, పేరే కృష్ణయ్య, వర్గాల దేవయ్య, గొడుగు ఆదర్శ్, శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితురాలి కుటుంబానికి

# అండగా తోటి విద్యార్థులు

### చిన్ననాటి స్నేహాన్ని నిలబెట్టిన ఆర్థిక సాయం



**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం చిన్ననాటి స్నేహం ఎంత గొప్పదో మరోసారి చాటి చెప్పిన సంఘటన నల్లబెల్లి మండలంలోచోటుచేసుకుంది. పాఠశాల దశలో కలిసి చదువుకున్న స్నేహితురాలు మరణించడంతో, ఆమె కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించి తమ మానవత్వాన్నిచాటుకున్నారు 2002-03,విద్యాసంవత్సరంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న శంషాబాద్ గ్రామానికి చెందిన కొలిపాక విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆమె పూర్వ స్నేహితులు శనివారం శంషాబాద్ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల బాధను పంచుకుంటూ, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రూ.30 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి, భవిష్యత్తులో కూడా అవసరమైతే తమ వంతు సహాయంఅందిస్తామని హామీ ఇచ్చారు.ఇలాంటి సందర్భాల్లో స్నేహితులుగా అండగా నిలవడం మన బాధ్యత అని తెలిపారు. చిన్ననాటి అనుబంధాన్ని మరువకుండా, ఆపదలో తోడుగా నిలవడం ద్వారా స్నేహానికి ఉన్న విలువను ఈ ఘటన ప్రతిబింబించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ముత్యాల రాజేందర్, రామిని నాగరాజు, పెరుమాండ్ల శ్రీనివాస్, ఎస్. అశోక్, పులిగుజ్జుల రాజు, మామిడి రాజు, పప్పు రేణు, తండా సంపత్, బి. సుమలత, పి. సుమలతతో పాటు పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 (నినాదం)**

రంజాన్ పండుగ సందర్భంగా శనివారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన రుక్మద్దీన్ – జరీనా బేగంల నివాసానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రుక్మద్దీన్ కుటుంబ సభ్యులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి శాలువాలతో సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కే.మాణిక్యం, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, చిట్యాల రాము, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండన్న, గ్రామ అధ్యక్షులు అశోక్, పుష్పలత, చిరంజీవి, ఉండాల రాములు తదితరులు పాల్గొన్నారు



# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, తెలంగాణ

22 మార్చి 2026


## సంక్షేమ పథకాలకు కోతలు పెట్టే తెలంగాణ బడ్జెట్

**కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్**



**అమరచింత మార్చి 21, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 20న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమ పథకాలకు కోతలు పెట్టే విధంగా ఉందనితెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ ఆరోపించారు. శనివారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లి లో కూలిలతో ఆయన మాట్లాడుతు. కాంగ్రెస్ 6గ్యారంటీ లలో భాగంగా ఇచ్చిన హామీలకు సరిపడ బడ్జెట్ కాదని విమర్శించారుభూమి లేని పేదలకు ఏడాదికి 12000ఇస్తామని కేవలం ఒక సారి మాత్రమే 6000ఇచ్చి ఇంకా 18000పెండింగ్ ఉన్నాయని వాటిని విడుదల చేయాలనీ డీమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో రైతు బీమా ఎత్తి వేత దిశగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారుకోటి 15లక్షల కుటుంబాలకు 5లక్షల బీమా పై ప్రజల్లో ఆందోళన ఉన్నదని దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరారు కుటుంబానికి జీవితబీమా కాకుండా రైతు బీమా తరహాలో రేషన్ కార్డు లో పేరు ఉండి18యేండ్లు నిండినప్రతి ఒక్కరికి 5లక్షల బీమా వర్తింపచెయ్యాలి. అదే విదంగా చేయూత పెన్షన్ రెట్టింపు కు కూడా నిధులు కేటాయించక పోవడందారుణమని అన్నారు అలాగే ప్రతి మహిళనెలకు 2500నగదు ఊసే లేదని దుయ్య బట్టారు. కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఇష్టమన్నహామీ ఎటు పోయిందో అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు సరి పడబడ్జెట్ కాదని హామీల నుంచి కాంగ్రెస్ తప్పించు కుంటూ కాలయాపన చేస్తుందనిఏద్దేవచేశారు. బిఆర్ఎస్ బంద్ 10.లక్షలు కాదని కాంగ్రెస్ 12.లక్షలు ఇస్తామని గత ఏడాది 24లక్షల కోట్లు కేటాయించి ప్రస్తుతబడ్జెట్ లో 11. లక్షల కోట్లే కేటాయించా రని దింతో దళితుల అభివృద్ధి ఎలా సాధ్యం అని ప్రశ్నించారు.. కావున ఆరు గ్యారంటీ ల అమలుకు రానున్న రోజుల్లో పోరాటాలు ఉదృతం చేస్తమని హెచ్చరించారు. ఇ కార్యక్రమం లో మండలఅధ్యక్షులు కె. శంకర్ మోహన్ అశోక్ మాన్యమ్మ చెన్నప్ప షేక్ అహ్మద్ అనంత రెడ్డి వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే మైనారిటీల సంక్షేమం

**నల్లమోతు సిద్దార్థ**



**మిర్యాలగూడ, మార్చి 21 (నినాదం):** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నేతృత్వంలోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. మాట్లాడారు. అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు చేసిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పర్వదినం ప్రతీక అని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, ఫణి కుమార్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం...

**50 వేల కోట్లు కేటాయించాలని బీఆర్ఎస్ డిమాండ్**

**బీసీలు రాష్ట్రానికి వెన్నెముక... కానీ ప్రాధాన్యంలో వెనుకబాటు**

**12,511 కోట్ల కేటాయింపుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కోడి అమరేందర్ యాదవ్**



**అశ్వాపురం, మార్చి 21 ( నినాదం):** అశ్వాపురం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఒకవైపు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, మరోవైపు బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బీసీలను మోసం చేసిందని ఆయన విమర్శించారు.బడ్జెట్‌లో బీసీలకు కేవలం ?12,511 కోట్లే కేటాయించడం ద్రోహమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ?20 వేల కోట్లు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, మూడు బడ్జెట్లలో కలిపి కేవలం ?33,116 కోట్లే కేటాయించారని తెలిపారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మండిపడ్డారు."బీసీలు రాష్ట్రానికి వెన్నెముక అయినప్పటికీ, బడ్జెట్‌లో పూర్తి న్యాయం జరగడం లేదు. సంఖ్యలో ఎక్కువగా ఉన్నా, ప్రాధాన్యంలో మాత్రం తక్కువగా ఉన్నారు" అని అన్నారు. తక్షణమే బీసీల కోసం 50 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. "కేటాయింపులు మాత్రమే కాదు... అమలు కూడా చూపించాలి" అని స్పష్టం చేశారు. అదేవిధంగా, అనేక బీసీ హాస్టళ్లలో ఆహార విషబాధ ఘటనలు చోటుచేసుకోవడంతో విద్యార్థులు హాస్టళ్లంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. స్కాలర్‌షిప్‌లు ఆలస్యమవుతున్న కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిందని గుర్తుచేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూస్తోందని, వారి కుల వృత్తులకు అవసరమైన సహాయాన్ని నిర్లక్ష్యం చేస్తోందని కోడి అమరేందర్ యాదవ్ విమర్శించారు.

## బొల్లోనిపల్లిలో వధూవరులకు ఆశీర్వాదం



**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో జరిగిన వివాహ విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు గ్రామానికి చెందిన భారత్ రాష్ట్ర సమితి నాయకులు బోళ్ళ శ్రీలత--శ్రీను దంపతుల కుమారుడు దిలీప్, కావ్యశ్రీల వివాహ విందు వారి స్వగృహంలో సంప్రదాయ బద్ధంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వధూవరులకు ఆశీర్వచనాలు అందించి, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సత్సంభాషణ జరిపి ఆనందంలోభాగస్వామ్యమయ్యారు.వేడుకలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలు దాసరి రమేష్, మాజీ ఎంపీటీసీ బోళ్ల రమేష్, తిప్పని రవీందర్, పెంబర్తి శ్రీనివాస్, గాజర్ల రాజమల్లు, కట్ల ప్రభాకర్ రెడ్డి, బోయిని రాజు, జక్కి శ్రీకాంత్, మొరం వెంకటయ్య, మొరం మున్నా, జెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఐక్యంగా నిర్వహించిన ఈ వివాహ విందు సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**భారీగా పాల్గొన్న ముస్లిం సోదరులు**



**అశ్వాపురం, మార్చి 21 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండల కేంద్రంలోని మంచికంటి నగర్ ఈద్గా ప్రాంగణం, అమ్మగారిపల్లి ఈద్గాలలో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్‌లు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మత గురువు నాసిర్ సుభాని ప్రసంగిస్తూ, రంజాన్ మాసానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఉపవాస దీక్ష ద్వారా పేదల ఆకలి బాధను తెలుసుకొని, దానధర్మాలు చేయాలనే భావన పెంపొందుతుందని తెలిపారు. ప్రవక్త మహమ్మద్ సూచించిన మార్గాల్లో నమాజ్, జకాత్, ఫిత్ర వంటి ఆచరణలను ప్రతి ముస్లిం అనుసరించాలని పిలుపునిచ్చారు.నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో పండగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ పేదలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

- పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి



**కోదాడ,మార్చి 21(నినాదం):** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌పై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి పనుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం నిధులు కేటాయించకపోవడం, పించన్ల పెంపు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనన్నారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, కొత్తగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. 6 గ్యారంటీల అమలుకు నిధులు కేటాయిస్తారనే ఆశించినా నిరాశే మిగిలిందన్నారు.భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.6,000 కోట్లే కేటాయించడం సరిపోదన్నారు. కౌలు రైతులకు రూ.15,000, ప్రతి మహిళకు రూ.25,000 ఆర్థిక సహాయం, తులం బంగారం వంటి హామీలపై ఆర్థిక శాఖ మంత్రి ఎలాంటి ప్రస్తావన చేయలేదని అన్నారు.రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం 15 లక్షల కొత్త కార్డులు ఇచ్చామని చెప్పినా, పాత కార్డుల్లో పేర్లు పెంచినప్పటికీ అదనపు నిధులు కేటాయించలేదని విమర్శించారు. భూ నిర్వాసితుల పునరావాస ప్యాకేజీపై కూడా స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా గ్రామీణ పేదలను విస్మరించినదేనని పేర్కొంటూ, వెంటనే రైతుబంధు విడుదల చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

## బచ్చలకూరి నాగరాజును సన్మానించిన ముస్లిం సోదరులు





**పాలేరు, మార్చి 21( నినాదం):** నేలకొండపల్లి మండలం కోరుట్ల గూడెంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు వారికి పండగ శుభాకాంక్షలు తెలియజేసి వారితో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ ముస్లిం సోదరులకు ప్రత్యేకమైనది. పండుగ గురించి వివరించారు. రంజాన్, లేదా రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల.పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రమదాన్ మాసంలోనే రమదాన్ పండుగ కు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర"ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ,అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే. దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది.పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రమదాన్,దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం 'దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రమదాన్" మాసం ఈ సర్వ మానవాళిలో సోదర భావం సమానత్యం సమైక్యత దాతృతీయ స్ఫూర్తిని నింపుతుందని ఆయన తెలిపారు. అనంతరం స్పోక్స్ పర్సన్ గా నియమితులైన నాగరాజును ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సలీం మహబూబ్ బాషా సోహెల్, అజీద్, సయ్యద్, రియాన్, పాషా, నాగుల్, పాషా, జాని షేక్, సలీం, రియాజ్, సైదా బోదుల్ అక్బర్ భాష లాలు సైదా నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహనకు క్షేత్ర ప్రదర్శనకు రైతుల తరలింపు





- నర్మేటలో 150 స్టాల్స్..

**ఆధునిక సాంకేతికతలపై నిపుణుల వివరణలు**

**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి నల్లబెల్లి మండలం నుంచి రైతులు పెద్దఎత్తునతరలివెళుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మేట గ్రామంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం రైతుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆయిల్ ఫామ్ పంట సాగు విధానాలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించే మార్గాలు, పామాయిల్ గింజల నుంచి బయోఫ్యూయల్ తయారీ ప్రక్రియలను ఈ ప్రదర్శనలో ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. రైతులకు ప్రాక్టికల్‌గా అర్థమయ్యేలా మోడల్స్, డెమోలను ఏర్పాటు చేయడం విశేషం.ప్రదర్శన ప్రాంగణంలో సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయ పరికరాలు, ఎరువుల సమర్థ వినియోగం, నీటి నిర్వహణ పద్ధతులు, పంట సంరక్షణ సాంకేతికతలపై నిపుణులు వివరణలు అందిస్తున్నారు. ఆయిల్ ఫామ్ పంట ద్వారా దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.మార్చి 20, 21, 22 తేదీల్లో నల్లబెల్లి మండలం నుంచి రైతులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. శనివారం నాడు నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు కొండాయలపల్లి, శనిగరం, ముచ్చింపుల, రేలకుంట, నందిగామ, మేడపల్లి, రామతీర్థం గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులు ఈ క్షేత్ర ప్రదర్శనకు బయలుదేరారు.రైతులతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్‌చార్జ్ సీఈవో ఎల్లన్న పాల్గొని రైతులకు మార్గనిర్దేశం చేశారు.ఇక ఆదివారం నిర్వహించనున్న ప్రదర్శనకు నల్లబెల్లి, నారక్కపేట, మేడేపల్లి, గోవిందపూర్, ముచ్చింపుల క్లస్టర్ల రైతులను ఐదు బస్సుల ద్వారా తరలించే ఏర్పాట్లు చేశారు. సుమారు 250 మంది రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి రజిత బన్న మాట్లాడుతూ, రైతులు ఇలాంటి క్షేత్ర ప్రదర్శనలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులను అలవర్చుకుంటే ఖర్చులు తగ్గించుకొని ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు.

## నల్లబెల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కేంద్రంలో ముస్లిం సోదరులు పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే మసీదులు సందడిగా మారి, ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు.పండుగ సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కొత్త సంప్రదాయ దుస్తులు ధరించి, పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లోహిందూ--ముస్లిం ఐక్యత స్పష్టంగా కనిపించింది. "హిందూ ముస్లిం భాయి భాయి" అంటూ పరస్పరం అలాయ్ బలాయ్ తీసుకుంటూ రెండు వర్గాల ప్రజలు స్నేహభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో సామాజిక ఐక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. స్థానిక ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎండి సద్దాం హుస్సేన్, ఎండి షబ్బీర్, ఎండి నన్నే సాహెబ్, ఎండి ముస్తఫా, ఎండి జావిద్, ఎండి యాకూబ్ పాషా తదితరులు పాల్గొని పండుగ వేడుకలను మరింత ఉత్సాహంగా మార్చారు, నల్లబెల్లిలో నిర్వహించిన రంజాన్ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో, సోదరభావాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిశాయి.

## భక్తి శ్రద్ధలతో రంజాన్

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మన్**



**మహాదేవపూర్ మార్చి 21, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసంలో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు మండల కేంద్రంలోని ఈద్గా ల వద్ద సామూహిక ప్రార్దనలు చేశారు. తెల్లవారుజామున ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు. ఈ సందర్భంగా దేశంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని, ప్రార్థించారు అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాపు మాట్లాడుతూ క్రమశిక్షణ దైవచింతన దానగుణానికి ప్రతిగా నిలిచే రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని పవిత్ర దినాన అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. మాజీ జడ్పిటిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తో పాటు వార్డు సభ్యులు గడ్డం స్వామి చంద్రశేఖర్ నాయకులు కడార్ల నాగరాజు తదితరులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆక్రమణ స్థలం స్వాధీనం

**హద్దులు తొలిగించిన రెవిన్యూ సిబ్బంది**



**పాలేరు, మార్చి 21( నినాదం):** ప్రభుత్వ స్థలంను ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేయటంతో అధికార యంత్రాంగం కంచె ను తొలిగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం ను స్థానికుడు అక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయంలో గ్రామంలో వివాదం చోటు చేసుకుంది. పంచాయతీ కార్యదర్శి ఘటన స్థలం వద్దకు వెళ్లి కంచె ఏర్పాటు చేయవద్దని సూచించారు. కానీ వారు ఖాతరు చేయకపోవటంతో ఈ మేరకు స్థానిక సర్పంచ్ బోయిన వేణు. పంచాయతీ కార్యదర్శి హనుమంతు లు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు . చేశారు. కాగా ఇటీవల పలు మార్లు సర్వే నిర్వహించారు. శనివారం నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. పంచనామా నిర్వహించిన అనంతరం ఆక్రమణ నిర్ధారణ కు వచ్చారు. ఈ మేరకు పంచాయతీ -రెవిన్యూ సిబ్బంది తో ఆక్రమణదారులు వేసిన కంచె ను తొలిగించారు. ప్రభుత్వ స్థలం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ను సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మచెట్ల తొలగింపు పనులకు శ్రీకారం



**నల్లబెల్లి, మార్చి 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి కట్ట నుంచి నల్లబెల్లి వెళ్లే ప్రధాన రహదారి రెండు వైపులా విస్తరించిన తుమ్మ చెట్ల తొలగింపు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ పులి రమేష్ కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి పక్కన అధికంగా పెరిగిన తుమ్మ చెట్లు వాహనదారులకు ఇబ్బందులు,కలిగిస్తున్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో, మలుపుల వద్ద వీటి కారణంగా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని చెట్ల తొలగింపు పనులను చేపట్టినట్లు వివరించారు.ఈ చర్యలతో రహదారి వెడల్పు పెరిగి, రాకపోకలు సులభతరం అవుతాయని, గ్రామ ప్రజలు ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం కల్పించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల సహకారం ఎంతో అవసరమని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ భాషబోయిన సంధ్య రఘుపతి, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
22 మార్చి
2026

# ఘనంగా రంజాన్ వేడుకలు ఈద్ ప్రార్థనలు



**రాజేంద్రనగర్, మార్చి 21 (నినాదం):** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగను రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మణికొండ పరిధిలోని డాలర్ హిల్స్, పుప్పాల్‌గూడ ప్రాంతాల్లో ఉన్న మొహమ్మదియా మసీదు వద్ద ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. మొహమ్మదియా మసీదు ఇమామ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతికి, సహనానికి మరియు సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రార్థనల అనంతరం దేశ సుభిక్షం కోసం, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు. ఈ వేడుకల్లో మసీదు కమిటీ సభ్యులు మొహమ్మద్ బషీర్ సాహబ్, మొహమ్మద్ నయీమ్, మొహమ్మద్ అజీమ్, మొహమ్మద్ వలీ, షేక్ రఫీక్, మొహమ్మద్ నూర్, ఫతే ఖాన్, మొహమ్మద్ రబ్బానీ, సయ్యద్ నయీమ్, వీరితో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు "ఈద్ ముబారక్" చెప్పుకుంటూ ఆలింగనం చేసుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ ఈద్గా వద్ద పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఈద్గాను సందర్శించి, ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. సమాజంలో సోదరభావం, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని రంజాన్ పండుగ వేడుకలు నేర్పుతుందని ఆయన వివరించారు.

## రంజాన్ వేడుకల సందర్భంగా కేఎం ప్రతాప్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం నేతలు

**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం) :** రంజాన్ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను పలువురు ముస్లిం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. దత్తాత్రేయ నగర్ లో గల నూరే మహమ్మదీయ మస్జిద్ కమిటీ సభ్యులు కేం ప్రతాప్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాబు మియా, కుతుబ్షాహీ మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, మహ్మద్ రియాజ్, మహమ్మద్ లియాకత్ అలి, జుబేర్, ఇస్మాయిల్, ఉస్మాన్, హుస్సేన్, ఇబ్రహీం అక్బర్ అజీమ్ అక్రమ్ హాజీజీ జాబీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరస్వామినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాస్, శ్రీ రామాంజనేయ యువజన సంఘం కోశాధికారి బూడిద రఘురాముల గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దత్తాత్రేయ నగర్ లో గల నూరే మహమ్మదీయ మసీద్ కమిటీ వారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,





శ్రీ కె.యం.ప్రతాప్ గారిని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ గారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

## రాజన్న మరణం గరీబోళ్లకు తీరని లోటు



**జవహర్ నగర్, మార్చి 21 (నినాదం):** రాజన్న మరణం గరీబోళ్లకు, ఉద్యమాలకు తీరని లోటు అని, పీడిత ప్రజల విముక్తియే ధ్యేయంగా తన చివరి శ్వాస వరకు పోరాడిన కామ్రేడ్ రాజన్న మృతి భారత విప్లవోద్యమాలకు తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో రాజీలేని పోరాటం చేశారని వర్గ పోరాటాల స్థానంలో కుల నిర్మూలన పోరాటా లను వ్యతిరేకించి ప్రజలంతా ఒక్కటేనని చేసిన ఘనత ఉద్యమ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. పోడు భూములపై సంపూర్ణ హక్కులకై నిరంతరం శ్రమించారని నివాస స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలపై పోరాడి ఉద్యమం చేసిన చరిత్ర రాజన్నకు సొంతం అని తెలిపారు. ప్రజాయుద్ధ పందాతోనే వ్యవసాయక విప్లవోద్యమం సాధ్యమని ఆదివాసీలను చైతన్యం చేయడంలో ఆయన కృషి మరువలేమని పేర్కొన్నారు. గుండెపోటుకు గురై ద్విచక్ర వాహనం పై నుండి పడి తలకు తీవ్ర గాయం కావడంతో రాజన్న మృతి చెందాడని తెలిపారు. రాజన్న సంతాప కార్యక్రమం నిర్వహణ త్వరలోనే పార్టీ నిర్ణయం తీసుకుంటుందని గుర్తు చేశారు.

## శాంతి సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగ
### ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి



**జవహర్ నగర్, మార్చి 21 (నినాదం):** శాంతి సోదర భావానికి ప్రతీక రంజాన్ మాసమని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అత్యంత పవిత్రంగా కటోర నియమ నిష్టలతో కొనసాగించిన రంజాన్ నెలకు ముస్లింలు ఘనంగా వీడ్కోలు పలికి నెల రోజులపాటు ఉపవాస దీక్షలు కొనసాగించి సంతోషంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగ సంబరాలు జరుపుకున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనం ఇవ్వడంతో ఉలేమాలు శనివారం ఈద్-ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని సూచించగా జవహర్ నగర్ లో అత్యంత పవిత్రంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. రంజాన్ మాసం అత్యంత నియమ నిష్టలతో పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు చేపట్టి శవ్వాల్ నెలవంక చూసిన తర్వాత ఈద్-ఉల్-ఫితర్ పండుగలు జవహర్ నగర్ లో ముస్లిం సోదరులు జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. పేదల ఆకలి బాధలు తెలుసుకొని ఈద్ నమాజ్ కు ముందే ప్రతి ఒక్కరు విధిగా పిత్రా జకాత్ చెల్లించడం గొప్ప విషయం అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఆశయం ప్రేమ కరుణా సోదర భావం పరమత సహనం ప్రధాన ఉద్దేశం అన్నారు. జవహర్ నగర్ బి ఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషాకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న సుంకిరెడ్డి
### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి



**కల్వకుర్తి, మార్చి 21 (నినాదం ) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మశుద్ధి, నియమ నిష్టలు, సహనం, దానధర్మాల ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని, ఈద్ పర్వదినం సోదరభావం, శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.మొహిన్, ఎం.డి. అన్వర్, ఎం.డి.దస్తగీర్, ఎం.డి.జహంగీర్, ఎం.డి. షఫీ, ఎం.డి. బాబా, ఎం.డి.సయిాద్, ఎస్.డి. సయిాద్ లతో పాటు పార్టీ గ్రామ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి నక్కపోతు నరసింహ, ఉపసర్పంచ్ నరసింహ, యువజన నాయకులు మల్లేష్, కృష్ణ, యాదయ్య, పరమేష్, కార్తీక్, చరణ్, జశ్వంత్, జగన్, గంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నర్కుడలో ఘనంగా రంజాన్ వేడుకలు
### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్రనగర్ మార్చి 21 నినాదం :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షల తెలియజేసిన నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గడ్డం శేఖర్ యాదవ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి తన్విరాజు, నీరటి మహేష్, తొంట అశోక్, శ్రీనివాస్ చౌట శేఖర్, నీరటి కృష్ణ, గుండాల విశ్వనాథ్, టి. కుమార్, శివాజీ, అశోక్, వినోద్, సాయినాథ్, ప్రభు, సందీప్, శ్రీనాథ్, జగదీష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ కేవలం పండుగ మాత్రమే కాదని, అది శాంతి, సౌభ్రాతృత్వం, త్యాగం, సేవా భావానికి నిదర్శనమని కొనియాడారు. సమాజంలో ఐక్యతను చాటడంలో, సోదరభావాన్ని పెంపొందించడంలో రంజాన్ మాసం పండుగ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని వారు పేర్కొన్నారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, గ్రామంలోని ముస్లిం పెద్దలకు, యువకులకు పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహదేవపురం డివిజన్, గాజులరామారం డివిజన్, రోడమిస్త్రి డివిజన్ లలో ముస్లిం సోదరుల ఆహ్వాన మేరకు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మరలింగ, పవన్, రాజారెడ్డి, హర్భజన్ సింగ్ పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ జరుపుకున్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్
### అందరికీ పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు.



**అమీన్ పూర్ , మార్చి 21,నినాదం :** మండలం లోని పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ఆనందోత్సాహాలతో ఈద్ ఉల్ ఫితర్ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని ఈద్గా వద్ద బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముస్లిం సోదరులను ఆప్యాయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ ముస్లిం సోదరులతో అలయ్ బలాయ్ చేసుకొని పరస్పర ప్రేమాభిమానాలు పంచుకున్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించడం సమాజ ఐక్యతకు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించిన ఉపవాసాలు, ప్రార్థనలు అల్లాహ్ స్వీకరించి, సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అలాగే, పవిత్ర ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా సమస్త ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్. హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## గరికపాటి నరసింహారావు అద్భుత ప్రసంగాలు



**అల్వాల్, మార్చి 21 (నినాదం) :** శ్రీ సీతారామ వసంతం నవరాత్రి ఉత్సవంలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు దివ్య ప్రవచనాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అల్వాల్ హరిదాస మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు కందికట్ల సుదర్శన్ రెడ్డి, పరాంకుశం మాధవ్, రామచంద్రరావు, లక్ష్మణ్ ముదిరాజ్, నిమ్మ అశోక్ రెడ్డి, ఈ కార్యక్రమానికి కళాపోషకులు మాచినేని జోగిరాజు, దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మాంసం విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన పశు వైద్యాధికారి డాక్టర్ నాగరాజు



**కల్వకుర్తి, మార్చి 21 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని పలు మాంసం, చికెన్ విక్రయ కేంద్రాలను శనివారం కల్వకుర్తి పశు వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తనిఖీ చేశారు. పట్టణ పశు విక్రయాల నిబంధనలు, ప్రజారోగ్యంపై ప్రభావం అంశాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తని ఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొర్రెలు, మేకల మాంసం విక్రయదారులు స్లాటర్ హౌస్ లోనే గొర్రెలు మేకలను స్లాటరింగ్ చేయించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ స్లాటరింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మాంసం విక్రయదారులు మాంసం విక్రయించే కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యాధి సోకిన గొర్రెల మాంసం విక్రయించరాదన్నారు. అనంతరం ఫాస్ట్ ఫుడ్, సెంటర్లను హెటల్స్ ను, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రిజ్ లలో మట్టన్, చికెన్ లను నిల్వ చేయకూడన్నారు. అట్టి పదార్థాలను నిలువ ఉంచినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పశు వైద్య శాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయంలో
# ఘనంగా రంజాన్ విందు
### ముస్లిం సోదరులతో కలిసి భోజనం
### చేసిన సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి

**రాజేంద్రనగర్,మార్చి 21 (నినాదం):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ మండల సిపిఐ కార్యాలయం ఏ.ఆర్. దేవరాజ్ భవన్‌లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి విందు భోజనం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.. గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా మన దేశంలో అన్ని పండుగలను సోదరభావంతో జరుపుకుంటామని కొనియాడారు. రంజాన్ పండుగ క్రమశిక్షణ, దానగుణం, మానవత్వాన్ని చాటిచెబుతుందని, ఇటువంటి సామూహిక విందులు మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఏ.ఆర్. దేవరాజ్ భవన్ లో స్థానిక ముస్లిం పెద్దలు, సిపిఐ నాయకులు కార్యకర్తలు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయగా, వారందరినీ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 22 మార్చి 2026

## ఘనంగా రంజాన్ వేడుకలు



**మంచిర్యాల, మార్చి 21(నినాదం):** ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినంను ఘనంగా నిర్వహిం చారు. పవిత్ర రంజాన్ మాసం చివరి రోజున జరిగిన ప్రార్థనలో ముస్లింలు పాల్గొన్నారు. ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల పట్టణంలోని అండాలమ్మ కాలనీలోని ఈద్గా మరియు బస్ స్టాప్ వద్ద కబ్రస్థాన్ దర్గాల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. అల్లా దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ముస్లీం సోదరులం దరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మెట్‌పల్లిలో రంజాన్ వేడుకలు




**మెట్ పల్లి మార్చి 21 (నినాదం) :** మెట్‌పల్లిలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. హిందూముస్లిం సోదరులు అలయ్ బలయ్ చెప్పుకుంటూ పరస్పర స్నేహభావాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలో మతపరమైన ఐక్యత, సామాజిక సౌహార్దం ప్రతిఫలించింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు హాజరై ప్రజలతో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది కేవలం ముస్లింలకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి శాంతి, సౌభ్రాతృత్వం, దయ, క్షమ అనే విలువలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మసీదు పరిసరాలు, వీధులు దీపాలతో అలంకరించబడి పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చాయి. చిన్నారులు, యువకులు, పెద్దలు అందరూ కలసి రంజాన్ ప్రత్యేక వంటకాలను ఆస్వాదించారు. ఈ వేడుకలో హిందూముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం, పరస్పర శుభాకాంక్షలు చెప్పుకోవడం మెట్‌పల్లిలో సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బడ్జెట్‌పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తీవ్ర ఆందోళన

**-విద్య, ఆరోగ్య రంగాలకు తగిన నిధులు కేటాయించని ప్రభుత్వం**

**-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి**



**కరీంనగర్, మార్చి 21(నినాదం):** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి తెలంగాణ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్య మరియు ఆరోగ్య రంగాలకు కేటాయించిన నిధులు ప్రజల ఆశలకు, రాష్ట్ర అవసరాలకు సరిపోనివి అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాకముందు ఇచ్చిన హామీలను గుర్తుచేసి, ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే కార్యక్రమాలకు సరిపడా నిధులు ఇప్పటి బడ్జెట్‌లో లేదని విమర్శించారు. విద్యారంగానికి కేటాయించిన 26,674 కోట్లు మొత్తం బడ్జెట్‌లో 8.22% మాత్రమే, అయితే ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 15% ఉండాలన్నారు.వైద్య రంగంలో కూడా ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలకు తగిన ప్రాధాన్యత ఇవ్వనివ్వడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. సాధారణ ప్రజల, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు తగిన నిధులు ఉండకపోవడం రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూలంగా ఉంటుందని హెచ్చరించారు.జోజి రెడ్డి ప్రభుత్వానికి విద్య, ఆరోగ్య రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా ఉంచి బడ్జెట్‌ను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## సమస్యను చూశాడు పరిష్కారం చూపాడు

**-విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయించి సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ తోడేటి రమేష్**



**హుస్నాబాద్ మార్చి 21( నినాదం):** హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామ శివారులో భారీ వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగల సమస్యను గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ చొరవతో పరిష్కరించారు. గ్రామంలోని రైతు వెల్ది రాఘవులు పొలం వద్ద విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో, వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చే భారీ ట్రాక్టర్లు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగేది. ఏ క్షణంలోనైనా విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం జరుగుతుందన్న భయంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్, వెంటనే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన అధికారులు, అక్కడ ఎత్తయిన నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి తీగలను పైకి సరిచేశారు. దీంతో భారీ వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైంది. ప్రమాదకరంగా ఉన్న సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చూపిన సర్పంచ్ తోడేటి రమేష్‌కు రైతులు వాహనదారులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య ఉందని చెప్పగానే స్పందించి పరిష్కరించిన విద్యుత్ అధికారులకి గ్రామ సర్పంచ్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్‌లో గౌడ కార్పొరేషన్లకు నిధులు కేటాయింపులో విఫలం

**బడ్జెట్ లో గీత కార్మికులకు తీరని అన్యాయం..!!**

**కార్మికులకు ప్రమాద బీమా, వృద్ధాప్య పింఛన్లపై ఉసెత్తని సర్కార్**

**హుస్నాబాద్‌లో గౌడ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయాలి**

**బుర్ర శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం (మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**హుస్నాబాద్ మార్చి 21(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్పొరేషన్ కు నిధులు కేటాయింపులో తీరని అన్యాయం జరిగిందని గీత కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతుందని రాష్ట్ర గౌడ సంఘం మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కార్మికులకు కార్పొరేషన్ ఉన్నప్పటికీ చైర్మన్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, బడ్జెట్ లో సరియైన నిధులు కేటాయించక పోవడంతో ఆర్థికంగా ఎలాంటి పరిహారం అందించడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించే ఎక్స్రేషియా చెల్లింపులో జాప్యం చేస్తూ, వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడంలో కూడా మొండిచేయిని చూపిస్తూ గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి గాయాల పాలైన మరియు మరణించిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వారికి సర్టిఫికెట్ ఇవ్వలేని దుస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడిందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రంలో ఎక్కడి లేని విధంగా హెల్త్ క్యాంప్ పేరిట కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తూ సర్టిఫికెట్లు జారీ చేయడంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.వెంటనే సిద్దిపేటలో ఉన్నటువంటి హెల్త్ క్యాంప్ ని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం గీత కార్మికుల పట్ల ఇంత వివక్ష చూపడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గీత కార్మికుల గుర్తింపు కార్డులు కావాలంటె ఎక్సైజ్ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోతుందని గీత కార్మికుల జీవనోపాధి అయిన తాటి చెట్లు, ఈత చెట్లను నరికి వేసిన దగ్ధం చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గీత కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను చెప్పుకుందాం అంటే కార్పొరేషన్ కు చైర్మన్ లేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి కార్పొరేషన్ కు 1000 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చైర్మన్ ను నియమించాలని కార్మికులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని,స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని హుస్నాబాద్ పట్టణంలో గౌడ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, కమ్యూనిటీ హాల్ పై ఎన్నోసార్లు మంత్రికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బుర్ర వెంకన్న గౌడ్, పరకాల శ్యాంసుందర్ గౌడ్, బుర్ర జగన్ గౌడ్,గోపగోని అరవింద్ గౌడ్, శ్రీనివాస్, అశోక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**పెబ్బేరు మర్చి 21(నినాదం):** పెబ్బేరులో పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ముస్లిం సోదరులు తెల్లవారుజామునే మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించిన విశ్వాసులు పట్టణంలోని జామే మస్జీద్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి అల్లాహ్ మహిమను స్మరిస్తూ ఈద్గా మైదానానికి చేరుకున్నారు. అక్కడ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.మతపెద్ద మౌలానా ఇబ్రహీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంజాన్ మాసప్రాముఖ్యత, ఉపవాస దీక్ష యొక్క ఆధ్యాత్మికత, అల్లాహ్ కరుణ గురించి విశదీకరించారు. సమాజంలో సౌహార్దం, సహనం, దాతృత్వం వంటి విలువలను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ముస్లింలు ఖబర్‌స్తాన్‌కు వెళ్లి తమ పూర్వీకుల సమాధుల వద్ద పూలమాలలు అర్పించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా పండుగ సందడి నెలకొని, భక్తి, ఆనంద వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ అక్కి



**పెబ్బేరు, మార్చి 21 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరులో పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గాహ్ సమీపంలో ఆయన ముస్లిం భక్తులను కలుసుకుని శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, దానగుణం, భక్తి పరాకాష్టలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులందరికీ ఈద్ పండుగ సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. పట్టణంలో మతసామరస్యం మరింత బలపడాలని, అల్లాహ్ కృపతో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి శివ, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, కొంతం దయాకర్ రెడ్డి, మన్యం, రజక నరసింహ, డైరెక్టర్ రాములు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష కరపత్రాల ఆవిష్కరణ



**చింతపల్లి, మార్చి 21 (నినాదం) :** ఎస్సీ సంక్షేమ పథకాల సాధనకై మార్చి 30న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగ దండోరా నిరాహార దీక్ష కరపత్రాలను శనివారం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షులు రాంజీ సైదులు మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు సందే ఏసు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొండేటి మధు, ఎర్ర జగన్ మాదిగ ,రామకృష్ణ, కంబాలపల్లి రామకృష్ణ, సంధ్య ,ముత్తయ్య, పేర్ల చిన్న మల్లయ్య, శంకర్, కంబాలపల్లి గిరి, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నీటి ఎద్దడి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 (నినాదం) :** నాయకులు, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే వనపర్తి పట్టణంలో నీటి ఎద్దడి నెలకొన్నదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. వనపర్తి పట్టణంలో నీటి ఎద్దడి నెలకొన్న సందర్భంగా శనివారం ఆయన మీడియా సమావే శంలో మాట్లాడారు. గతంలో ఎన్నడు లేనివిధంగా పట్టణంలో మంచి నీటి ఎద్దడి నెలకొన్నదని వాకిటి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నీటి సరఫరా చేయలేకపోవ డంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి కారణం పాలకు లు, అధికారులు కారణమని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి రాబోవు 50 ఏండ్ల భవిష్యత్తు దృష్టిలోపెట్టుకొని కేవలం మంచి నీటి సదుపాయం కోసం నియోజకవర్గానికి రూ.330 కోట్లు నిధులు సాధించారని, అందులో పట్టణానికి రూ.33 కోట్లు కేటాయించడం జరిగిందనిచెప్పారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్నడు రాని నీటి ఎద్దడి ప్రస్తుతం ఎందుకువస్తుందో అధికారులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కరెంట్ సరఫరా, లీకేజీవంటి కుంటి సాకులు చెప్పకుండా ప్రజలకు 24గంటలు మంచి నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నీటి సరఫరాపై సమీక్ష చేసి ప్రతిపక్ష కౌన్సిలర్ల ను ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని అన్నారు. బిఆర్ఎస్ఆధ్వర్యంలో మంచినీటి కోసం ఆందోళన చేపడతామని హెచ్చరించారు

## రేమద్దుల కురుమయ్యను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 (నినాదం)** వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన రేమద్దుల కురుమయ్య ఆరోగ్యం బాగాలేనందున శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కే.మాణిక్యం, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, నాయకులు చిట్యాల రాము, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండన్న, గ్రామ అధ్యక్షులు అశోక్, పుష్పలత చిరంజీవి, ఉండాల రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్లో విషాదం



**కోదాడ,మార్చి 21(నినాదం):** కోదాడ పట్టణంలో రంజాన్ వేడుకలు ఒక్కసారిగా విషాదంగా మారాయి. మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండలో శనివారం ఓ ఇంట్లో పండుగ సందర్భంగా బిర్యానీ వంట చేస్తుండగా గ్యాస్ లీకేజీ జరిగి ఒక్కసారిగా భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. క్షణాల్లోనే అగ్నిజ్వాలలు ఇల్లు మొత్తాన్ని కమ్మేసి కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేశాయి.ఈ ప్రమాదంలో షేక్ నాగులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు తీవ్రంగా వ్యాపించడంతో బయటపడేలోపే ఆయనకు కాలిన గాయాలు అయ్యాయి. ఇంట్లో ఉన్న ఫర్నిచర్, గృహోపకరణాలు, విలువైన వస్తువులు అన్నీ అగ్నికి ఆహుతై బూడిదగా మారాయి. మంటలు చెలరేగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే భారీ నష్టం సంభవించింది.గాయపడిన నాగులను స్థానికులు అత్యవసరంగా సమీప ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతోంది. పండుగ ఆనందాన్ని ఒక్కసారిగా ఆవేదనగా మార్చిన ఈ ఘటన కోదాడ పట్టణాన్ని కలచివేసింది.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**బుగ్గారం, మార్చి21(నినాదం) :** బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి సంతోష్ రావు తల్లి సరస్వతి ఇటీవల మరణించగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్, ఉపాధ్యక్షుడు నర్సగౌడ్, నాయకులు జంగా శ్రీనివాస్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు తోఫా పంపిణీ



**పెబ్బేరు, మార్చి 21 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బన్యాధిపూర్ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు తోఫ్ఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుల ఆహ్వానం మేరకు పెబ్బేరు మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో హిందూముస్లిం సోదరభావం అనేది శాశ్వతంగా కొనసాగాలని, అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవించడం మన సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. రంజాన్ వంటి పవిత్ర పర్వదినాలు సామరస్యాన్ని మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్ గౌడ్, ఉపసర్పంచ్ చంద్రకళ బాలరాజ్, వార్డ్ సభ్యులు రమేష్, సహదేవుడు, రాజు, అలీమమాబు, కర్ణాకర్, పెద్ద మౌలానా, మౌలానా తదితర ప్రముఖులు, గ్రామస్తులు ముస్లిం సోదరులు, సామాజిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రశంసలు అందుకుంది.

## దశదిన కర్మలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 21 (నినాదం):** వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు విష్ణు అన్న సిద్దు దశ దినకర్మ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కే.మాణిక్యం, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, చిట్యాల రాము, సర్పంచ్ తిరుపతయ్య, ఉప సర్పంచ్ భారత్ సాగర్, శివన్న, సుధాకర్ చారి, గ్రామ అధ్యక్షులు వెంకటేష్ సాగర్, వారాల బాలకృష్ణ, చిన్నా రెడ్డి, మనిష్, వార్డు సభ్యులు శ్రీనివాసులు, మన్యం కొండ, గోవిందమ్మ సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

**వలిగొండ, మార్చి 21 (నినాదం):** పేదలు ఇండ్లు నిర్మించుకున్న స్థలాలను ప్రభుత్వం నిషేధిత జాబితా నుండి తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. మండలంలోని వేములకొండలోని మత్స్యాద్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 22 (ఎ) జాబితాలో చేర్చిన పేదల ఇళ్ల స్థలాలను ఆ జాబితా నుంచి తొలగించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా 17 మండలాలలో, ఆరు మున్సిపాలిటీలలో, 422 గ్రామపంచాయతీల లో నిషేధిత జాబితాను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో మొత్తం వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చట్టం 1908 ప్రకారంలో సెక్షన్ 22 (ఏ) పిఓటి చట్టంలో చేర్చారు. అట్టి నెంబర్లను, భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. ఇట్టి ఇంటి స్థలాల భూములు నిషేధిత జాబితాలో చేర్చడాన్ని రద్దు చేయాలని అన్నారు. ప్రధానంగా వెనకబడిన వర్గాలకు చెందినవారు ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారన్నారు.

ఆదివారం, తెలంగాణ
22 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గొడకొండ్ల గ్రామ పంచాయతీ

## తైబజార్ కాంట్రాక్టు వేలం



**చింతపల్లి,మార్చి 21(నినాదం)** మండలంలోని గొడకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరుల తైబజార్ కాంట్రాక్ట్ వేలం ఈ నెల 24న ఉదయం 11.00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లుఆ గ్రామ కార్యదర్శి మురళీమోహన్ తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు అదే రోజున ఒక గంట ముందుగా నిర్దేశిత డిపాజిట్ చెల్లించి, నిబంధనలను పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కాంట్రాక్టు గడువు 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు గాని, బకాయిలు గాని ఉండరాదని ఆయన తెలిపారు. ఒకవేళ బకాయిలు ఉన్నట్లయితే వెంటనే చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

మండలంలో రంజాన్

## పండుగ వేడుకలు



**చింతపల్లి, మార్చి 21(నినాదం)**: మండలంలోని వివిధ గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం మసీదుల్లో ప్రత్యేక నమాజులు నిర్వహించి, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో స్నేహభావం వెల్లివిరిసింది. ముస్లిం కుటుంబాలు ప్రత్యేక వంటకాలు తయారు చేసి బంధుమిత్రులతో పంచుకున్నారు. హిందూ, క్రైస్తవ సోదరులు కూడా ముస్లిం సోదరులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని సామాజిక ఐక్యతను చాటిచెప్పారు. పేద ప్రజలకు జకాత్, ఫిత్రా రూపంలో సహాయం అందించడంతో పాటు, కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి, మండల కాంగ్రెస్ నాయకులు కాసారపు శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఆనందకర వాతావరణం నెలకొంది.

ముస్లిం సోదరులకు

## రంజాన్ శుభాకాంక్షలు

బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య..!



**పాలేరు మార్చి 21( నినాదం):** నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో పలు ముస్లిం సోదరుల గృహాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నేలకొండపల్లి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ పండుగను జరుపుకుంటున్న నా ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్ ముబారక్. అల్లా దయతో అందరి జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యాలు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఏడవ వార్డు మెంబర్ లింగం యలమంద, తిరుమలాపురం సర్పంచ్ కామదాన ప్రవీణ్, ఎలిగెటి వెంకటేష్, జనగాం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

## నేడు ప్రపంచ జల దినోత్సవం

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు.



అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు. మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది.

భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి.
భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి.

నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది.

జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది.

నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.

మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది




97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే.

నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృథా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు.

నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.



**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# జానపద సినీ కథా నాయకుడు కాంతారావు

## కత్తి కాంతారావు వర్ధంతి





తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు.

తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నార దుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు".

తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దో షి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొన గాడు' సినిమాలు తీశారు.

రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భా లలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు.

ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పిం చాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు.

కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969); గండర గండడు (1969); ప్రేమ జీవులు (1971); గుండెలు తీసిన మొనగాడు (1974); స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగా ణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు.

ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు.

చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతం గా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు.

అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు.
ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు.

సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు



కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**